భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# నేడు నెల్లికుదురులో సర్వసభ్య సమావేశం



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులతో నేడు (శనివారం) నెల్లికుదురు రైతు వేదికలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ హాజరవుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సమావేశంలో గ్రామపంచాయతీల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించడంతో పాటు పల్లె ప్రగతి కార్యక్రమం పురోగతి, నిధుల వినియోగం తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

## పలు అంశాలపై సమీక్ష

అలాగే వర్షాకాల పారిశుద్ధ్య చర్యలు, ఎరువుల లభ్యత, ఉపాధి హామీ పథకం అమలు, విద్యా, వైద్య, ఆరోగ్య సేవలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఎంపీడీవో కుమార్ పేర్కొన్నారు.

సర్పంచులు, మండల స్థాయి అధికారులు సమావేశానికి సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

© 2026 Bharath Samachar